సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
మంగళవారం, ఏప్రిల్ 23, 2024
డిజిటల్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,
సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

# ప్రజల పక్షాన కొట్లాడుదాం



- బలమైన ప్రతిపక్షంగా ఉన్నాం
- సమష్టిగా కృషి చేస్తే కరీంనగర్ పార్లమెంట్ మనదే
- కాంగ్రెస్ ప్రభుత్వంపై జనంలో నమ్మకం పోయింది
- బండి సంజయ్‌పై వ్యతిరేకత ఉంది
- ప్రచారంలో ఆర్భాటాలకు దూరంగా ఉండాలి
- ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్, బీజేపీలు చేసిన మోసాలపై చర్చించండి
- మే 10న సిరిసిల్లలో కేసీఆర్ రోడ్ షో
- పార్లమెంటు ఎన్నికలపై పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశా నిర్దేశం

తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : ప్రజల సమస్యలే ఎజెండాగా, కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఎండగడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కొట్లాడుదామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.సిరిసిల్ల తెలంగాణ భవన్ లో సోమవారం సిరిసిల్ల పట్టణ క్లస్టర్ స్థాయి సమావేశంలో పాల్గొని పార్లమెంటు ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో చాలా స్థానాల్లో స్వల్ప మెజారిటీ తేడాలో కాంగ్రెస్ విజయం సాధించింది. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పై వంద రోజుల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకే విజయావకాశాలు మెండుగా ఉన్నాయి. కాంగ్రెస్ కు ఓటు వేయకపోతే ఫ్రీ బస్సు తీసేస్తాం అంటున్నరు. ప్రజలు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ మోసపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి. ఐదేళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ కు చేసిందేమీ లేదు. ఐదేళ్లలో ఒక్క పాఠశాల, ఒక్క కళాశాల తీసుకొచ్చాడా ? ఒక్క గుడి కట్టాడా ? ఒక్క పరిశ్రమనైనా తీసుకొచ్చార. ఒక్క రూపాయి పని చేయని బండి సంజయ్ కు ఓట్లు అడిగే అర్హత లేదు. మోడీ పదేండ్ల పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయి. తెలంగాణకు ఏమి చేయని బిజెపి కి, కరీంనగర్ కు నయాపైసా పని చేయని బండి సంజయ్ కు ఓటు ఎందుకు వేయాలో ప్రజల్లో చర్చ పెట్టాలి. రాష్ట్రంలో 8 నుంచి 10స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచే ఛాన్స్ ఉందని పలు సర్వే సంస్థలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు వలన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 10న కేసీఆర్ రోడ్ షో సిరిసిల్లలో ఉంటుంది. ప్రతి కార్యకర్త తరలివచ్చి విజయవంతం చేయాలి. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం లబ్ధి పొందిన నాయకులు పార్టీని వీడి వెళ్తున్నారు. కష్ట కాలంలో నా వెంట నిలిచిన మీకు నేను అండగా ఉంటాను. భవిష్యత్తు లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ గెలుపు కోసం కష్టపడ్తాను. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై పార్టీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారు, కాంగ్రెస్ లో చేరని వారిపై అక్రమ కేసులు పెడుతూ వేధింపులకు గురి చేస్తున్నారు. ఎవరు కూడా అధైర్యపడాద్దు అందరికి అండగా ఉంటాను.

రిపోర్టర్లు కావలెను

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

కరీంనగర్, జగిత్యాల
పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు
స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారీగా ఆర్సీలు కావలెను

మెదక్ ఉమ్మడి జిల్లా..
ఆందోల్, గజ్వేల్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గాలకు ఆర్సీలు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342

## ఈటలను మించిన నాయకుడు లేడా?

2లో..

- కొడంగల్‌లో ఓడిన రేవంత్‌రెడ్డిని మల్కాజిగిరి ప్రజలు ఆదరిస్తే నియోజకవర్గానికి చేసింది ఏమిటి?
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి



## 108 అంబులెన్స్ సేవల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానం

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** ఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ద్వారా నడపబడుతున్న 108, అత్యవసర అంబులెన్స్ సేవలు 102 అమ్మ ఒడి సేవలు, 1962 సంచార పశు వైద్య సేవలు, పార్థివ వాహన సర్వీసుల్లో మెరుగైన సేవలు అందించినందుకు గానూ రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ రాష్ట్రం లోనే మొదటి స్థానంలో నిలిచింది అందుకుగాను హైదరాబాదులోని గ్రీన్ ఈఎంఆర్ఐ హెల్త్ సర్వీసెస్ ప్రధాన కార్యాలయంలో 108 డైరెక్టర్ వెంకటేశం, సంస్థ చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ కలీద్ చేతుల మీదుగా రాజన్న సిరిసిల్ల జిల్లా 108 జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ సలీం, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని, 108, 102,1962 అంబులెన్స్ ఉద్యోగులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా 108 జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు సమిష్టిగా కలిసి 24 గంటలు అంకుటిత దీక్షతో పనిచేయడం వల్లనే ఈ అవార్డు సాధ్యమైందని ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలియజేశారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యూత్ పట్టణ అధ్యక్షుడు యూనియన్ ఆధ్వర్యంలో దాదాపు 75 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగిందని సోషల్ మీడియా బాన్సువాడ ఇంచార్జ్ బోయిడి లక్ష్మణ్ పాత్రికేయులతో తెలిపారు.



## పట్నంను గెలిపించుకుందాం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా అంతాయిపల్లి లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచ్చేసిన జన జాతర భారీ బహిరంగ సభలో పాల్గొన్న టీపీ సీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివారెడ్డి ప్రసం గిస్తూ బీఆర్ఎస్, బీజేపీకి ఎన్నికలు అంటే కేవలం ఓట్లుకోసం, ప్రజల మేలు కోసం కాదు కానీ కాంగ్రెస్ పార్టీ కి ఎన్నికలు అంటే దేశ భవిష్యత్తు నిర్మాణం కోసం, ప్రజల ప్రజల సంక్షేమం కోసం అని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు సృష్టించే తప్పుడు వార్తల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతని గెలిపించుకుందాం, ఇండియా అలయన్స్ గెలుపులో భాగమవుదాము అని పిలుపునిచ్చారు.

# ఈటలను మించిన నాయకుడు లేడా?

- కొడంగల్‌లో ఓడిన రేవంత్‌రెడ్డిని మల్కాజిగిరి ప్రజలు ఆదరిస్తే నియోజకవర్గానికి చేసింది ఏమిటి?
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి





**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి లోని ఎంఎం గార్డెన్స్ నందు నిర్వహించిన దుండిగల్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కొడంగల్ లో ఓడిన రేవంత్ రెడ్డిని మల్కాజ్గిరి ప్రజలు ఆదరించి ఎంపీని చేస్తే, నియోజకవర్గంలోని ఏ ఒక్క ప్రాంతంలో ఒక్క రూపాయి కేటాయించకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లి అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఇక బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను మించిన నాయకుడు మల్కాజిగిరిలో లేడా, పార్టీ కోసం మొదటినుంచి పనిచేసిన ఏ ఒక్క నాయకుడు కనిపించ లేదా? అని ప్రశ్నించారు. గజ్వేల్, హుజురాబాద్ లో గెలవనోళ్లు, మల్కాజిగిరిలో గెలుస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాబట్టి మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో అయ్యేది ఏమీ లేదని, ఇందుకు నిదర్శనమే గత ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డియేనన్నారు. ఆయన ఎంపీగా గెలిచి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని, అసలు మల్కాజ్గిరి ఎంపీ అయినందుకే నేడు తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయ్యాడని, ఆయన ఎంపీగా ఉన్నప్పుడు ఎన్ని నిధులు ఖర్చు పెట్టారో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇలాంటి నాయకుల మార్గదర్శకత్వంలో ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు భవిష్యత్తులో ఏదో చేస్తారనే ఆశతో ప్రజలు లేరని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి అయిన రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుందిగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, కౌన్సిలర్లు శంబీపూర్ కృష్ణ, బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలి

### పౌర సరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్.చౌహాన్ ఆదేశించారు. సోమవారం ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియపై పౌర సరఫరాల కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ హాజరయ్యారు. రాబోయే 3 రోజులలో అకాల వర్షాలు ఉన్నందున అన్ని కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు వరి ధాన్యమును వర్షం వలన తడవకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా అవసరమైన గోనె సంచులను, టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. గత సంవత్సరం ఏప్రిల్ నెల 25 వ తేదీన జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, కానీ ఈ సంవత్సరం ఇప్పటి వరకు జిల్లాలో 5,379 రైతుల వద్ద నుండి 82.13 కోట్ల విలువ గల 37,280 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇందుకు గాను 17.37 కోట్లు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, ఈ రోజు వరకు మొత్తం 33986 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు రవాణా చేశామని అదనపు కలెక్టర్ వివరించారు. ఈ కాన్ఫరెన్స్ లో పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న డీసీసీబీ మాజీ చైర్మన్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధిలోని దేవునిగుట్ట తాండ మెగావత్ సోమ్లానాయక్ దంపతుల కుమార్తె సింధు వివాహ వేడుకల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొని నూతన వధువరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కోటగిరి సుదర్శన్, గడ్డం అశోక్ రెడ్డి ,పుండలిక్ రావు, రేని సాయిలు, పల్లపురాజు, పుప్పల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప జాతర

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నర్సాపూర్ నియోజకవర్గంలోని ఆత్మల మండల పరిధిలో నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో సోమవారం బీరప్ప జాతర ఘనంగా నిర్వహించారు. జాతర ఉత్సవాలను పురస్కరించుకొని లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి మానయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు మా అన్నయ్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

### మండల విద్యాధికారి దూస రఘుపతి

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** 28 ఏండ్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి వృత్తినిబద్ధతతో ఉపాధ్యాయ వృత్తికి మల్లారపు పురుషోత్తం వన్నెతెచ్చారని ఆయన సేవలను మండల విద్యాధికారి దూస రఘుపతి కొనియాడారు. మొదట సిరిసిల్లలో ప్రైవేటు పాఠశాలలను స్థాపించి నిబద్ధతతో పనిచేసి స్థానికంగా ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగేలా తీర్చిదిద్దారని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పురుషోత్తం ఎక్కడ పని చేసినా అక్కడ పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని, కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో స్టాఫ్ సెక్రటరీ బాధ్యతకు వన్నెతెచ్చారని అన్ని రంగాల్లో కుసుమ రామయ్య బాలురున్నత పాఠశాల అభివృద్ధి చెందేలా విశేష కృషి చేశారని అన్నారు. బోధనతోపాటు సామాజిక సేవలో, ఉపాధ్యాయ సంఘం నాయకుడుగా పురుషోత్తం గారు విశిష్ట గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ మోతిలాల్ ,నెహ్రూ నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యరేఖ, విశ్రాంత జిల్లా ఉప విద్యాధికారి మల్లారపు రఘుపతి, విశ్రాంతర ప్రధానోపాధ్యాయులు మల్లారపు ప్రసాద్, సహ ధర్మచారిని మల్లారపు మాధవి ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# వెంకయ్యనాయుడికి పద్మ విభూషణ్

## 672 మందికి పద్మ అవార్డుల ప్రదానం

- తెలంగాణ నుంచి కొండప్ప, సమ్మయ్య, ఆనందాచారికి పద్మశ్రీ
- విద్యా రంగంలో కేతావత్ సోమ్‌లాల్, కూరెళ్ల విఠలాచార్యకు





**తెలంగాణ ప్రభ, (న్యూ ఢిల్లీ) :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు పద్మ విభూషన్ అవార్డును అందుకున్నారు. సోమవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్లో పద్మ అవార్డుల ప్రదానం వైభవంగా నిర్వహించారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్షా, మంత్రులు ముఖ్య అతిథులు హాజరుకాగా.. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారిని పద్మ అవార్డులతో సత్కరించారు. కేంద్రం ఈ ఏడాది ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. వారిలో 67 మందికి సోమవారం అవార్డులను అందించగా.. మిగిలిన అవార్డులను వచ్చే వారం ప్రదానం చేసే అవకాశం ఉంది. ఇందులో 30 మంది మహిళలు, 8 మంది విదేశీయులు ఉన్నారు. 9 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. అవార్డులు అందుకున్న వారిలో సులభ్ శౌచాలయ సృష్టికర్త దివంగత బిందేశ్వర్ పాఠక్ బదులు ఆయన సతీమణి అమోలా పాఠక్ పద్మ విభూషణ్ అందుకోగా.. నటుడు మిథున్ చక్రవర్తి, కేంద్ర మాజీమంత్రి రామ్ నాయక్, గాయని ఉషా ఉథుప్ పద్మభూషణ్ అవార్డును దక్కించుకున్నారు. క్రీడాకారుడు రోహన్ బోపన్న సహా పలువురు పద్మశ్రీ అవార్డులను స్వీకరించారు. ప్రముఖ సినీ నటుడు చిరంజీవి పద్మ విభూషణ్కు ఎంపికవగా.. తెలంగాణ నుంచి నారాయణపేటకు చెందిన బుర్ర వీణ వాద్యకారుడు దాసరి కొండప్ప, జనగాంలోని చిందు యక్షగానం రంగస్థల కళాకారుడు గడ్డం సమ్మయ్య, కళా రంగానికి చెందిన ఎ.వేలు ఆనందాచారి, సాహిత్యం, విద్యా రంగంలో కేతావత్ సోమ్‌లాల్, కూరెళ్ల విట్టలాచార్యలను పద్మ శ్రీ అవార్డులు వరించాయి. ఏపీ నుంచి తొలి మహిళా హరికథా వ్యాఖ్యాత ఉమా మహేశ్వరి కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు.

## తెలంగాణలో మెజారిటీ స్థానాల్లో బీజేపీ గెలుపు

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** తెలంగాణలో మెజారిటీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపు ఖాయమని కేంద్రమంత్రి పియూష్ గోయల్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఛరిష్మతో తెలంగాణలో క్లిన్ స్వీప్ చేస్తామన్నారు. దేశ వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి 400 స్థానాల్లో గెలువబోతుందని అన్నారు. సోమవారం చేవెళ్ళ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రి పియూష్ గోయల్ మాట్లాడారు.. ప్రధాని మోడీ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఇండియా కూటమిలోని పార్టీల్లో ఐకమత్యం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కేరళలో వామపక్ష పార్టీలతో కుస్తీలు పట్టి, ఢిల్లీలో మాత్రం దోస్తీ చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. 2047 నాటికి వికసిత్ భారత్ తమ లక్ష్యమని అన్నారు.

## బీజేపీ అభ్యర్థిని హగ్ చేసుకున్న ఏఎస్ఐపై వేటు

**తెలంగాణ, ప్రభ హైదరాబాద్ :** ఎన్నికల కోడ్ అమలో ఉందనే విషయాన్ని విస్మరించి హైదరాబాద్ బీజేపీ అభ్యర్థిని మాధవీలతను ఆలింగనం (హగ్) చేసుకున్న సైదాబాద్ ఏఎస్ఐ ఉమాదేవిపై సస్పెన్షన్ వేటు పడింది. బీజేపీ అభ్యర్థి మాధవీలత ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో ఏఎస్ఐ ఉమాదేవి ఆమెను ఆలింగనం చేసుకున్నారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ ఘటనపై విచారణకు నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. విచారణలో ఎన్నికల కోడ్ ను ఏఎస్ఐ ఉమాదేవి ఉల్లంఘించారని నిర్ధారణ కావడంతో ఆమెను సస్పెండ్ చేస్తూ సీపీ ఉత్తర్వులను జారీ చేశారు.

## ఇంటర్మీడియేట్ పరీక్ష ఫలితాలు 24న విడుదల

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** ఇంటర్మీడియేట్ పరీక్ష ఫలితాలను ఈనెల 24న విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో విద్యాశాఖ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఫలితాలను రిలీజ్ చేయనున్నారు. ప్రథమ, ద్వితీయ ఏడాది పరీక్ష ఫలితాలను ఇంటర్ బోర్డు ఒకేసారి వెల్లడించనుంది. మార్కుల నమోదులో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. ఇంటర్ విద్యార్థులు బోర్డు అధికారిక వెబ్‌సైట్ https://tsbie.cgg.gov.in/home.do లో ఫలితాలు అందుబాటులో ఉంచనుంది. ఈ ఏడాది మొత్తం 9.80లక్షల మంది పరీక్షలకు హాజరయ్యారు.

# నాలుగున్నర నెలల్లోనే రాష్ట్రంలో అనేక కుంభకోణాలు

- కేసీఆర్‌తో మంత్రి కోమటిరెడ్డి టచ్‌లో ఉన్నారేమో ?
- రేవంత్ హామీలను ప్రజలు నమ్మట్లేదనే దేవుళ్ళ మీద ఓట్లు
- రుణమాఫీ సరే మిగతా హామీల మాటేమిటీ?
- బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాలుగున్నర నెలల్లోనే అనేక కుంభకోణాలు జరిగాయని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఆగస్టు సంక్షోభం భయం సీఎం రేవంత్ రెడ్డిని వెంటాడుతోందని ఆయన ఎద్దేవా చేశారు. బహుశ ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్ళాల్సివస్తుందనే అనుమానంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని తన తర్వాత ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రకటించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనకు 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారనే మాటలను బట్టి చూస్తుంటే, ఆ 20 మంది ఎమ్మెల్యేలను తీసుకెళ్ళేది మంత్రి కోమటిరెడ్డే అయివుండవచ్చని అని ఆయన అన్నారు. కేసీఆర్ తో మంత్రి కోమటిరెడ్డి టచ్ లో ఉన్నారేమో అనే అనుమానం ప్రజలకు కలుగుతుందన్నారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు.. ఆగస్టు 15 లోపు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ హామీలను ప్రజలు నమ్మట్లేదని, అందుకే దేవుళ్ళ మీద ఓట్లు వేస్తున్నారని ఆయన ఆక్షేపించారు. కోట్లాదిమంది ఆరాధించే దేవుళ్ళ మీద ఓట్లు వేయడం బాధాకరమన్నారు. రుణమాఫీ ఒకే, మరి మిగిలిన హామీల మాటేమిటని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా రైతులు గోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు నీళ్ళు లేక, మరోవైపు ధాన్యం కొనుగోలు లేక రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని ఆయన చెప్పారు. అకాల వర్షాలతో ధాన్యం తడిచిందనే సాకుతో వడ్లను ప్రభుత్వం కొనడం లేదని ఆయన దుయ్యబట్టారు. వ్యవసాయ రంగంపైన, రైతులకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాస్తున్నట్లు మహేశ్వర్ రెడ్డి చెప్పారు. వ్యవసాయ రంగానికి రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే కనీసం లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ అవసరమని ఆయన తెలిపారు. అంత బడ్జెట్ ను ఎక్కడ నుంచి తెస్తారని ఆయన ప్రశ్నించారు. కళ్యాణ లక్ష్మి , తులం బంగారం వస్తాదనే ఆశతో ఆడపడుచుల పెళ్ళీలు పోస్ట్ పోన్ చేసుకున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులకు స్కూటి లా మాటేమైందని? మీరు ఇచ్చిన హామీల భాగోతం చిట్టా బయట పెడతామని మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

## ఓట్ల కోసం ముస్లింలను రెచ్చగొడుతున్న కాంగ్రెస్ నేతలు

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** లోక్ సభ ఎన్నికల్లో ఓట్ల కోసం ముస్లింలను రెచ్చగొట్టి, అబద్ధాలు చెప్పి ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత , మాజీ కేంద్రమంత్రి చిదంబరంకు నరనరాన హిందువులపై వ్యతిరేక భావన ఉందని ఆయన ఆరోపించారు. సీఏఏపై చిదంబరం రెచ్చగొట్టే వ్యాఖ్య లు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సోమవారం బీ జేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు.. పాకిస్తాన్ వంటి ముస్లిం దేశాల్లో హిం దువులను చిత్రిహింసలకు గురిచేస్తున్న నేపథ్యంలో వారిని ఆదుకునేందుకు సీఏఏను మోడీ సర్కార్ తీసుకొచ్చిందన్నారు. మోడీ మూడోసారి ప్రధానమంత్రి అయితే భారత రాజ్యాంగాన్ని మారుస్తారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీపై చేస్తున్న గోబెల్స్ ప్రచారాన్ని నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు.